నవతెలంగాణ
మహబూబ్‌నగర్ 1
శుక్రవారం | డిసెంబర్ 22, 2023 | www.navatelangana.com

కొండగట్టుపల్లి గ్రామాన్ని అదనపు కలెక్టర్ సందర్శన



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని కొనగట్టిపల్లి గ్రామంలో గురువారం జిల్లా అదన కలెక్టర్ శ్రీవేంద్ర ప్రసాద్ సందర్శించారు. సామాజిక భద్రత పై రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా గ్రామంలో జరిగిన పల్లె ప్రకృతి వనం ఇంకుడు గుంతలు నల్లాలు స్మశాన వాటికలు రోడ్లు డ్రైనేజీలు వాటి విని యోగంపై మాట్లాడారు. గ్రామంలో జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానస బసిరెడ్డి, జెడ్పిటిసి విజయ నిర్మల, రమణారెడ్డి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఈవోపిఆర్‌డి వెంకటరెడ్డి ,ఉపాధి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేశ సంపదలను బడా బాబులకు దోచి పెడుతున్న బీజేపీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వం రైల్వే, విమానయానం, బొగ్గు, విద్యుత్తు, బ్యాంకింగ్, తదితర దేశ సంపదనంతా కారు చౌకగా బడాబాబులకు అమ్మేస్తు దేశ సంపదను లూటీ చేస్తుందని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ విమర్శించారు . గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ దేవాలయం ఆవరణలో సీపీఐ(ఎం) జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలన్నిటిని యజ మానులకు అనుకూలంగా మార్చేసి నాలుగు కార్మిక కోడ్‌లు తెచ్చారన్నారు. అవి కార్మిక పాలిట యమపాషాలుగా మారబోతున్నాయని తెలిపారు. రైతు ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వం మన దేశ ప్రధాని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచ తప్పకుండా అమలు చేయాలని ,లేనిపక్షంలో ప్రజల తరఫున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం, పుంజనూరు ఆంజనేయులు ,మూసాపేట్ గ్రామ సర్పంచ్ లాలప్ప ,దామరగిద్ద మండల మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్ ముస్తఫాట్ గ్రామ సర్పంచ్ లాలప్ప, సీపీఐ(ఎం) నాయకులు జోషి, గోవింద్‌రాజ్ ,ఆశప్ప,కె కాశప్ప, దస్తప్ప మహమ్మద్ అలీ,నరహరి ,బాలప్ప,బలరాం తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ అర్బన్ తహసిల్దార్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం అర్బన్ తాసిల్దార్ రాధాకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకే తో సత్కరించారు. కాంగ్రెస్ యువ నాయకులు. పట్టణంలోని వివిధ సమస్యల గురించి వివరించి వాటి గురించి తక్షణమే తహసీల్దార్ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కూర్వ నరేష్ యాదవ్. హన్వాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాకేష్. జయ కుమార్ తదితరులు ఉన్నారు.

24న క్రిస్మస్ బహుమతుల పంపిణీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పవిత్రమైన క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈనెల 24వ తేదీన ఎంబీసీ చర్చి మైదానంలో పేదలకు క్రిస్మస్ బహుమతుల పంపిణీ ఉంటుందని సుందర్, సునీల్, స్టేటస్ రాజేందర్, చిన్న రాజు కన్నా తెలిపారు, గురువారం ఎంబీసీ చర్చి ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా క్రిస్టియన్ పేదలకు పంపిణీ చేసే బహుమతులు కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని క్రిస్టియన్ సంఘాల నాయకులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన అందరికీ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించామని తెలిపారు.

కల్వకుర్తి లో విచ్చలవిడిగా కల్తీ కల్లు అమ్మకాలు

- మందు కల్లు తాగి ప్రాణాలు పోగొట్టుకున్న ప్రజలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో కల్తీ కల్లు అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని పలుచోట్ల వ్యాపారులు కల్తీకల్లు తవరాలను ఏర్పాటు చేసి అమ్మకాలను జోరుగా కొనసాగిస్తున్నారు. కల్తీ కల్లు అమ్మకాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కల్తీ కల్లు వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ముందుకు సాగుతున్నారు. ఎక్సైజ్ శాఖకు చెందిన పలువురు కీలక శాఖ అధికారులు వ్యాపారుల వద్ద ప్రతినెల మామూళ్లు అందిన కాడికి దండుకొని అబ్బకాలను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. గతంలో కల్తీ కల్లు అమ్మకాలను కొంతమేర తగ్గించినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా విచ్చలవిడిగా మందు కల్లు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు అండగా ఉన్న పలువురు నాయకులను కల్తీకల్లు తో పాటు బెల్టు షాపుల అమ్మకాలను ప్రోత్సహించినట్లు విమర్శలు ఉన్నాయి. బస్టాండ్ సమీపంలోనే పలువురు విచ్చలవిడిగా బెల్టు షాపులను ఏర్పాటు చేసి ఏదేచ్ఛగా అధిక ధరలకు మద్యం అమ్మకాలను చేపడుతున్నారు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు వారి వద్ద నెల మామూలు తీసుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కల్తీ కల్లు తాగి ఎంతోమంది అమాయకులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి కల్వకుర్తిలో కల్తీకల్లు అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండాకి చెందిన జటావత్ తిరుపతి నాయక్ కూతురు మమత వివాహానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, ఎంపీటీసీ వెంకట్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, జగన్ నాయక్, సక్రియ నాయక్, కిషన్ నాయక్ తండావాసులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటు పోట్ల మధ్య ఆగిన ఎస్ఎల్‌బీసీ

- కోమటరెడ్డి వెంకట్‌రెడ్డికి నీటిపారుదల శాఖతో ఉత్సాహం
- టన్నెల్ సొరంగం పనుల్లో వేగవంతం
- శ్రీశైలం నుంచి వెనక జలాల ద్వారా నల్లగొండకు
- మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు,
- 5వందల గ్రామాలకు తాగునీరు
- కొత్తప్రభుత్వంలో చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా డిండి సమీప ప్రాంతంలో సాగునీరు 500 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఎస్-ఎల్‌బీసీని ఏర్పాటు చేస్తున్నారు.ఎడుమ గట్టు కాల్వద్వారా శ్రీశైలం వెనుక జలాలను వినియోగించుకొని లిఫ్టు ద్వారా టన్నెల్ నుండి నల్లగొండకు నీటిని తరలిస్తారు. రూ.1925 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును మొదలు పెట్టారు. మూడేండ్ల పాటు చేయాల్సిన పనులు 16 యేండ్లపాటు పనులు చేశారు.అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి.పెరిగిన ఆంచానాల వల్ల ఇప్పటికే రూ. 2500 కోట్లు ఖర్చు చేశారు.రూ 1925 కోట్ల అంచనాలు కాగా.. తాజాగా.4776 కోట్లకు పెరిగింది.42 కిలోమీటర్ల సొరంగంకు గాను ఇప్పటివరకు 33.5 కిలోమీటర్ల సొరంగాన్ని పూర్తి చేశారా. సొరంగం తొలిచే మిషన్ టిబిఎం మిషన్ సాంకేతిక సమస్యలకు గురైంది. దీని జర్మనీకి చెందిన టెక్నాలజీ తో రిపేరు చేయాల్సి ఉంది.





గత పాలకుల నిర్లక్షం వల్ల సొరంగం పనులు ఆగిపోయాయి. కొత్త ప్రభుత్వంలో ఒకవైపు పాలకుల వివక్ష గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తిగా ఆగిపోయాయి. ముఖ్యంగా పనులకు దగ్గ నిధులు విడదుల చేయలేదు. మూడేళ్ల నుంచి సాంకేతిక సమస్యలు తల ఎత్తితే నేటికి పరిష్కారం లేదు. పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం మీద ఉన్న ద్యాస ఎస్ఎల్‌బీసీ మీద లేదనే విమర్శలు వస్తున్నాయి. 10 యేండ్ల కాలంలో కేవలం ఐదు వందల కోట్లను మాత్రమే విడదల చేసిందంటే ప్రాజెక్టుపై ఎంతవరకు వివక్ష ఉందో మనకు తెలుస్తోంది.వైఎస్ ప్రారంబించిన ప్రాజెక్టును బీఆర్ఎస్ పూర్తి చేస్తే.. వచ్చే ప్రయోజనం మాకేమిటనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రాజెక్టును నిలిపేశారు. ఈ ప్రాజెక్టు కోసం అనేక ఆందోళనలు చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా బాద్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రాజెక్టుకు అధిక నిధులు వస్తాయన్న నమ్మకం ఉంది.

2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అత్యంత అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఎల్‌బీసీ అనేక ఆటుపోట్ల మధ్య ఆగిపోయింది. 16 ఏళ్లపాటు అనేక సాంకేతిక సమస్యలకు గురైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, తధనంతరం సిఎం కేసీఆర్ కావడం చకచక జరిగిపోయింది.10 ఏళ్లపాటు తెలంగాణ ప్రభుత్వం ఎస్ ఎల్‌బీసీ గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. కాలేశ్వరం, పాలమూరు రంగారెడ్డి మీద ఉన్న ద్యాస ఎస్ఎల్‌బీసీపై లేదు. అనేక సార్లు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఈ ప్రాజెక్టుపై ఉద్యమాలు చేశారు. ఉద్యమ నాయకుడే ఇప్పుడు ఆశాఖ మంత్రి బాద్యతలు చేపట్టడంతో ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి సాగునీరు అందేలా కృషి చేయాలి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల దగ్గర పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయమేగాక ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేస్తారన్న ఆశతో జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు.

వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కురుమూర్తి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ శ్రీయేంద్ర ప్రతాప్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, నెలనెల జీతాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని, పోస్టల్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ పైన అధికారుల ప్రజాప్రతినిధుల వేధింపులు ఆపాలన్నారు. అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలని, బట్టలు, చెప్పులు ,మాస్కులు, గ్లౌజులు బూట్లు పనిముట్లు శానిటైజర్ తదితర సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు బెదిరిస్తూ బిల్లులు చేయాలని వత్తిడి చేస్తున్నారని ఎంపీడబ్ల్యు వర్కర్ల జీతాలు ఇవ్వకుండా సర్పంచులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారన్నారు. ప్రభుత్వం మారడంతో కొన్ని పంచాయితీల్లో ఎంపీడబ్ల్యు వర్కర్లను తీసేస్తామని బెదిరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు.



ఆర్థిక హాయం అందజేత

గండీడ్ : మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల చిన్న చంద్రయ్య బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడైన జితేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిస్తూ, తక్షణ సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమ ంలో మాజీ సర్పంచ్ ఉషన్న, నర్సింహారెడ్డి, ఆనందం,రామకృష్ణ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,భక్తి మల్ల మొగులయ్య,రవు,చిట్యాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానం



- టీపీసీసీ ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్
- జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు
- క్రీస్తు చూపిన ప్రేమ, అనురాగం యావత్ ప్రపంచానికే ఆదర్శం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానమని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఒబేదుల్లా కొత్వాల్ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధర్మ గ్రంథాల సారం ఒక్కటేనని అన్నారు. ఏసుక్రీస్తు సందేశాలను ఆచరించిన వారి జీవితాలు సుఖమయంగా గడుస్తాయని అన్నారు. బైబిల్ మానవజీవితానికి ఒక గైడ్ లాంటిదన్నారు. సేవాభావానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చే క్రైస్తవ సమాజం ఆదర్శనీయం అన్నారు. పరోపకారం, ప్రాణుల పట్ల సేవాభావం కలిగి ఉండడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శాంతి దూతగా వచ్చిన ఏసుక్రీస్తు ప్రపంచానికి శాంతిని బోధించినట్లు తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ, అనురాగం యావత్ ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. సీనియర్ నాయకుడు ఎన్ పీ వెంకటేష్ మాట్లా డుతూ క్రీస్తు చూపిన మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షురాలు బెక్కరి అనిత, మీడియా కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్ అలీ, నాగరాజు, ఫహీం , టైటస్ రాజేందర్ , సునీల్, ఖాదర్, చిన్నరాజు, నాగభూషణం, బాబు మియా, కన్నా , సుజాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ కిరాణం,జనరల్ స్టోర్ షాప్ ప్రారంభం

- జడ్చర్ల బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డిని ప్రోపరేటర్ వినోద్ గౌడ్ శాలువాతో సత్కారం

నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చొక్కంపేట్ గ్రామంలో బత్తుల వినోద్ గౌడ్ నూతన కిరణం షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డిని ప్రోపరేటర్ వినోద్ గౌడ్ శాలువాతో సత్కరించారు. అనంతరం షాప్ ని రిబ్బన్ కట్ చేసి షాప్ ని ప్రారంభించి శుభాకాంక్షలు అభిమన్యు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ...స్వసక్తితో అన్ని రంగాల్లో రాణిస్తూ, యువకులు తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకొని స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, దొండ్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, అలాగే వార్డు మెంబెర్స్, పార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు.. రేషన్ కార్డులు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



వనపర్తి : రాష్ట్రంల అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల అంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం ఎస్. అజయ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు తెచ్చిన 6 గ్యారెంటీలతో పాటుగా పేదలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు, పోడు భూములకు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి, దళిత పేదలకు నాటి ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పథకాలతో పాటుగా సాగులో ఉన్న పేదలకు పట్టాలివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలు చేసినా నాటి ప్రభుత్వము రేషన్ కార్డులు గాని, ఇండ్లు కానీ ఇంటి స్థలాలు గాని ఇవ్వలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ముందుగా పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఉన్న రేషన్ కార్డులో పేర్లు మార్పులు, చేర్పులు చేసుకొనుటకు కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలు ఇండ్ల స్థలాలు సొంతంగా కొనలేని స్థితిలో ఉన్నందున మున్సిపల్ పట్టణాలలో గ్రామాలలో ప్రతి ఒక్కరికీ 250 గజాల స్థలాన్ని ఇప్పించి పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికునికి వృద్ధాప్య పింఛన్ కింద ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారంగా నాలువేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కొత్తగా ఇండ్లు నిర్మాణం చేసుకున్న పేదలక్కు కొత్తగా నిర్మాణం చేసుకునే ప్రతి ఒక్కరికీ రూ. 10 లక్షలు గృహ నిర్మాణం కింద ఇవ్వాలని డి మాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యు. రాజు, ముంత వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఇంచార్జ్ మైనార్టీ .. సంక్షేమాధికారిగా బీరం సుబ్బారెడ్డి



వనపర్తి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు .. గురువారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ మైనార్టీ సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయన జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా కొనసాగుతూనే ఇక్కడ కూడా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మైనార్టీ సంక్షేమ పథకాలను మైనార్టీలకు పకడ్బందీగా అమలు చేస్తామని, మైనార్టీ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు..

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి : కోస్గి పట్టణంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్లో మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సాహసం రామకృష్ణ కూతురు అర్చన వివాహం చంద్రశేఖర్ తో గురువారం జరిగింది . ఈ వివాహ వేడుకలో నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంబడి బీ.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోర్ల దానేలుకు .. మాజీ మంత్రి ఘన నివాళి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం లోని ఇందిరా కాలని 5వ, వార్డుకు చెందిన బి, ఆర్, ఎస్, పార్టీ మాజీ కౌన్సిలర్ గోర్ల ప్రమీల భర్త, టీ, ఆర్, ఎస్ పార్టీ యువజన నాయకులు గోర్ల ప్రేమ్ తండ్రి కీర్తి శే,, గోర్ల దానేలుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గురువారం ఘన నివాళులర్పించారు. బుధవారం రాత్రి ఆకస్మికంగా మరణించిన విషయాన్నిన తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకుటుంబాన్ని దర్శించి, చనిపోయిన దానేలు మృతదేహనికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆకుటుంబానికి సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలనీ చెప్పారు. పరామర్శించిన వారిలో బి, ఆర్, ఎస్, పార్టీ జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, కౌన్సిలర్స్ పాకనాటి కృష్ణ, బండారు కృష్ణ, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, ఇమ్రాన్, బి, ఆర్, ఎస్, పార్టీ నాయకులు ఎర్ర శ్రీను, ఉంగ్లం తిర్మల్, గంధం శరవంద, స్టార్ రహీం, రమేష్ నాయక్, సూర్యవంశం గిరి, ఎం, బాలరాజు, నందిమల్ల రమేష్, బి, గోపాల్, జోయెబ్, నారాయణ దాస్ కిట్టు, మోహన్, సునీల్ వాల్మీకి, జి, వి, ప్రశాంత్, డి, దానేలు, గోర్ల రాంచెంద్రయ్య, పసుపుల చంద్రయ్య, ఆగుపోగు కుమార్, సూర్యవంశం రామస్వామి, చిట్యాల రాము, క్రాంతి, గోర్ల బాలయ్య, మ్యాకల మన్యం, సూర్యవంశం మునికుమార్,పసుపుల చంద్రయ్య, కొమ్ము లక్ష్మి, తలారి సరస్వతి,శివశంకర్, హేమంత్ ముదిరాజ్, గోర్ల చంద్రం, రాజోలి నిరంజన్, తదితరులు పాల్గొని నివాళ్లర్పించారు.

లోక్ అదాలత్‌లను..సద్వినియోగం చేసుకోండి : ఎస్ఐ



ఆత్మకూరు : జాతీయ లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ నరేందర్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30వ తేదీ వరకు ఉన్నందున ఆత్మకూర్ మండలంలోని రాజీ పడే క్రిమినల్, సివిల్ కేసులతో పాటు రోడ్డు ప్రమాదం, వివాహ కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించిన డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ లే కుండా డ్రైవింగ్ కేసులు, వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరి ంచుకోవాలని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని, రాజీ మార్గమే.. రాజ మార్గమని ఎస్ఐ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య , అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్యంగా పరిష్కరిం చుకోవాలని, అలాగే ఒక గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెట్టుకోవద్దని రాజ మార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని అన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో.. వీపనగండ్ల



- డ్రైనేజీలు కరువు
- రోడ్డుపైనే మురుగు
- పట్టించుకోని గ్రామస్థాయి అధికారులు
- ఆందోళనలో గ్రామస్తులు
- సమస్యలపై అధికారులు స్పందించాలి



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా చేసుకొని గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో ఉండాలని లక్ష్యంతో గ్రామాలకు నిధులు కేటాయిస్తున్న.. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని విమర్శలు లేకపోలేదు. గ్రామంలో ఎస్సీ, బీసీ, ఓసీ



కాలనీలలో పలు సమస్యలకు నిలయంగా మారింది. అత్యంత ఎక్కువ మంది పేదలు నివసించే ప్రాంతాలలో సమస్యలు కూడా పేరుకుపోతున్నాయి. వర్షం వస్తే చాలు కాలనీలలో వెళ్లేందుకు సరైన మార్గం ఉండదు రోడ్లన్నీ బురదమయంగా మారుతాయి. గృహాల మధ్య అంతర్గత రోడ్లు, రోడ్ల పక్కన సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు రోడ్ల పై పారుతూ ఉంటుంది. వాటర్ ట్యాంకులు పరిశుభ్రత లోపిస్తోంది. పేదలు ఇండ్లు లేక పూరి గుడిసెల్లో, కొంతమంది ఇండ్లు లేక కిరాయిండ్లలో నివసిస్తు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. గ్రామంలో దాదాపు 5000 జనాభా, 12 వార్డులలో 3860 ఓటర్లు ఉన్నారు. పూరి గుడిసెల్లో పదిమంది దాకా దాదాపు మట్టి పాత మిద్దెలో 50, ఇండ్లు లేక కిరాయిలు ఇండ్లలో పలు కుటుంబాలు నివాసం ఉంటున్నారు. సెంటు భూమి లేని వారు కొంతమంది ఉన్నారు. కొన్నేళ్ల కిందట 298 సర్వే నెంబర్లు భూమి లేని పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి భూ పంపిణీ చేపట్టడం జరిగింది. కానీ నీటి వసతి లేక సాగుకు నోచుకోవడం లేదు. 10 ఏళ్ల నుంచి రేషన్ కార్డు లేక చాలామంది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదు. అర్హులైన వారికి దాదాపు 50 మందికి పైగా ఆసరా పెన్షన్లు నోచుకోవడం లేదు. గ్రామంలో నేటికీ కొంత మందికి మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కోటుంటే గతంలో ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి కొంతమందికి నేటికి బిల్లులు రాలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీ స్మశాన వాటిక దగ్గర ఉండే ఇండ్ల మధ్య నుంచి సీసీ రోడ్డు ఉర చెరువు వరకు వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ అసంపూర్తిగా సీసీ రోడ్డు వేసి మధ్యలో వదిలేయడం గమనార్హం. సీసీ రోడ్డు నిర్మాణానికి తీసుకొచ్చిన సిమెంట్ బ్యాగులు కూడా అక్కడే నిల్వ ఉండే గడ్డకట్టాయి. అదే విదంగా కంకర కూడా నిరుపయోగంగా వదిలి వేయడం జరిగింది. చాలా కాలనీలలో సీసీరోడ్లు , డ్రైనేజీ లేక ఇండ్ల మధ్యనే మురుగు ప్రవహిస్తుండటంతో ఈగలు, దోమలు అధికమై కాలనీల ప్రజలు అనారోగ్యాల బారిన పడాల్సిన పరిస్థితి దాపురించింది. నూతనంగా ఏర్పడ్డ కొన్ని కాలనీలకు విద్యుత్ స్తంభాలు లేక కరెంటు సౌకర్యం కోసం కాలనీవాసులు ఇబ్బందులతో అధిక ఖర్చుతో వైర్లు తీసుకువెళ్లి కరెంటు సౌకర్యం ఏర్పాటు చేసుకున్నారు. పలువురు వార్డు నెంబర్లు ప్రజాసంఘాల నాయకులు అనేకసార్లు గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్, మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, వారి దృష్టి తీసుకు వెళ్లిన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఆయా కాలనీలలో మురుగునీరు చేరిన చోట కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆయా కాలనీలో ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో అక్కడక్కడ వేసిన సీసీరోడ్లు నాణ్యత పాటించకపోవడంతో కంకర తేలడంతో లక్షల రూపాయలు ఖర్చు చేసి వృథా కావడం జరుగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వచ్చిన నిధులు సకాలంలో సర్పంచ్ వినియోగించుకోకపోవడంతో నిధులన్నీ వెనక్కి వెళ్లిపోయాయని , గ్రామంలో ప్రధాన రోడ్డు వెంబడి డ్రైనేజీ లేకపోవడంతో నిరంతరం సీసీ రోడ్డు మీద మురికి నీరు పారుతోంది. ప్రధాన రోడ్డు వెంబడి అండర్ డ్రైనేజీ పైప్లైన్ వేసి మురుగు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పలు కాలనీలలో మిషన్ భగీరథ పైప్ లైన్ అసంపూర్తిగా వేశారు. నల్లాలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో కొంత తాగునీటి సమస్య నెలకొన్నదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



డ్రైనేజీ నిర్మించండి..



రాజీవ్‌నగర్ కాలనీలో సౌకర్యాలు లేక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ లేక పోవడంతో ఇండ్ల మధ్యనే మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్డుమీద మురికి నీరు పారడంతో కాలనీవాసులు ద్విచక్ర వాహనదారులు జారిపడి సంఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి డ్రైనేజీ ఏర్పాటు చేయాలి.

- బత్తుల యాదయ్య, వీపనగండ్ల.

ఇల్లు మంజూరు చేయాలి..



కొన్నేళ్ల నుంచి సొంతిల్లు లేకపోవడంతో పూరి గుడి సెలోనే నివాసం ఉంటున్న గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామన్న, మంజూరు చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా ఇల్లు మం జూరు చేయాలి

- గువ్వల, నాగమణి వీపనగండ్ల గ్రామం

భూమి ఇవ్వాలి..



గ్రామంలో కొన్నేళ్ల నుంచి నివసిస్తూ ఉన్నా. రోజు కూలి పని చేసి కుటుంబాన్ని పో షించుక ుంటున్నా. సెంటి భూమి లేకపోవడంతో వ్యవసాయ కూలీగా పని చేసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం భూమి ఇచ్చి ఆదుకోవాలి.

- ఆర్. రాజు, వీపనగండ్ల.

ఇబ్బందులు తప్పడంలేదు..



గ్రామంలో కొన్నేళ్ల నుంచి సీసీరోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొ ంటున్నారు. కాలనీలలో అధికారులు పర్య వేక్షణ లోపంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. జిల్లా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలి.

- మాజీ ఉపసర్పంచ్, వెంకటయ్య, వీపనగండ్ల.

సమస్యలను పరిష్కరించాలి..



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్క రించ డంలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. డ్రైనేజీలు లేక ఇండ్ల మధ్యలో ము రుగు చేరి కాలనీ వాసులు అనారోగ్యాల బారిన పడే పరి స్థితి నెల కొంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

- ఆశన్న , సీపీఎం మండల కమిటీ సభ్యులు.

అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ పై జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రకారం జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే యువతను ఓటరు జాబితాలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలకు అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, ఒకచోట నుండి మరో చోటుకు మార్చడం, లేదా పేర్లు మార్చడం, అవసరం లేని చోట తొలగించడం పై చర్చించారు. ఎస్ఎస్ఆర్ 2024 ను సిద్ధం చేయాలని, ఓటర్ నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను క్షుణ్ణంగా వెరిఫై చేసి పరిష్కరించాలని తాసిల్దార్లను సూచించారు. జాబితాలో 80 సంవత్సరాలు 90 సంవత్సరాలు వయసున్న సీనియర్ సిటిజన్స్ ను వెరిఫై చేయాలన్నారు. జనవరి 1, 2024నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలని ఈఆర్‌వో, ఏఈఆర్‌వోల ద్వారా దరఖాస్తుల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఎలక్టార్స్, షిఫ్టెడ్ ఎలక్టార్స్, లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫీకల్ సిమిలర్ ఎంట్రీలపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నోటీసులు జారీచేసి తొలగింపులు చేపట్టాలని ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలకు సూచించినట్లు తెలిపారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటర్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గా గ్వర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, తాసిల్దార్లు భా.రా.స జమీల్ , కాంగ్రెస్ తీనాథ్, బిజెపి కుమారస్వామి , సిపిఎం జబ్బార్, సిపిఐ రమేష్, టీడీపీ బాలరాజు జిల్లా అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

వనపర్తి : వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వికలాంగుల క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గాంగ్వర్, డీ ఆర్ డీ ఎ అధికారి రామేశ్వర్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు శ్రీనివాస్ రెడ్డి, శంకర్, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభు స్వామి, మీసాల మోహన్, చంద్రశేఖర్, వెంకటేష్, సాక ల్ పల్లి గ్రామానికి చెందిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.







సారా విక్రయిస్తే చర్యలు తప్పవు

- వనపర్తి ఎక్సైజ్ సర్కిల్ సీఐ కళ్యాణ్



వీపనగండ్ల : గ్రామా లలో సారా విక్రయిస్తే.. చర్యలు తప్పవని వనపర్తి ఎక్సైజ్ సర్కిల్ సీఐ కళ్యాణ్ అన్నారు. మండలంలోని వల్లభాపురం తండా, ఒంటి గుట్ట తండా, నాగర్ల బండ తండా, గోవర్ధనగిరి గ్రామాలలో వనపర్తి డీటీ ఎఫ్ , టీం ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అడవిలో సారా తయారీకి 200 లీటర్ల బెల్లం పానకం తయారు చేస్తుంటే దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బెల్లం ను నేల మట్టం చేయడం జరిగిందని, గ్రామాలలో ఎవరైనా సారా అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ కొత్తకోట సర్కిల్ ఎస్సై సతీష్, కానిస్టేబుల్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో బడి బయటి పిల్లల సర్వే



వీపనగండ్ల : మండలంలోని బొల్లారం గ్రామంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి బయటి పిల్లల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సీఆర్‌పీ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలు బడి మానివేయడానికి గల కారణాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చదువుకోవడం వల్ల పిల్లల భవిష్యత్ మెరుగు పడు తుందని, పిల్లలను పనులకు పంపకుండా బడిలో చేర్పించాలని, పిల్లలు చదువు కోవడం వల్ల భవిష్యత్ ఏ విధంగా ఉంటుందో తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొండ గంగమ్మకు ఘన నివాళి



వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన కొండ గంగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి మండల మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ కొండ గంగమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు . మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.5000ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

మంత్రిజూపల్లికి ఘన సన్మానం



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు గురువారం హైదరాబాదులో ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కొల్లాపూర్ నియోజక ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా చేయాలని అదేవిధంగా పర్యాటక కేంద్రాలుగా సోమశిల, సింగోటం తదితరప్రాంతాలను తీర్చిదిద్దాలని మంత్రి జూపల్లి కృష్ణారావును హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు కోరినట్లు తెలిపారు.

31న మత్స్య పారిశ్రామిక సహకాం సంఘాల జిల్లా ఎన్నికలు...



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో. మోగిన మత్స్యకారుల ఎన్నికల నగారా గురువారం ఉదయం 11.30 గంటల సమయానికి ఎలక్షన్ అధికారి నోటిఫికేషన్ జిల్లా కోపరేట్ ఎన్నికల జిల్లా అధికారి ఆడిట్ ఆఫీసర్ రఘు నందన్ రావు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది... నాగర్ కర్నూల్ పట్టణంలోని నల్లవెల్లి రోడ్డు లో గల మన పాత సొసైటీ ఆఫీస్ బిల్డింగ్ లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షుల అందరికీ ఎన్నికల అధికారి మీటింగ్ ఏర్పాటు చేసి ఎన్నికల విధివిధానాలు, నియమ నిబంధనలు తెలియజేసిన ఎన్నికల అధికారి నోటిఫికేషన్ పత్రాలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాయకులకు అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గల 223 అన్ని గ్రామాల మత్స్య సహకార సంఘాల సొసైటీ అధ్యక్షులకు గాను గత రెండు నెలల క్రితం జిల్లా సొసైటీ ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. తిరిగి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, డైరెక్టర్ లు అన్ని కలిపి 11 డైరెక్టర్ లు కలవు.... మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ 27వ తేదీ అభ్యర్థులు నామినేషన్ సమయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నామినేషన్ దాఖలు చేయడం మరియు మధ్యాహ్నం 2 గంటల నుంచి నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు నామినేషన్ ఉపసంహరణ నిర్వహించటం జరుగుతుంది అని తెలిపారు.... అదేవిధంగా డిసెంబర్ 31వ తేదీన ఉదయం నుంచి ఎన్నికలు నిర్వహిస్తామని.... సాయంత్రం ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు.... ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ వాకిటి ఆంజనేయులు, ప్రమోటర్ తుమ్మల అల్లోజీ, ప్రమోటర్ గొడుగు సహదేవుడు, పెబ్బేటి నిరంజన్, పర్వతాలు, సత్యం,ఈశ్వర్, మత్స్య సహకార సంఘాల జిల్లా యువ నాయకుడు హరికృష్ణ ముదిరాజ్, చాపల స్వామి, మల్లేష్,తవిటి నిరంజన్,తిరుపతయ్య, సైదులు, శోభన్, రాములు, వెంకటయ్య, బంగారయ్య, శ్రీనివాసులు, అశోక్ , చిట్టి బాబు, శివ, శ్రీను పాల్గొన్నారు....

జూనియర్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు పరిశీలకుడుగా సామా రమేష్

నవతెలంగాణ- కందనూలు



ఈనెల 20వ తేదీ నుండి 22 తేదీ వరకు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 17 సంవత్సరాల బాల బాలికలకు రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతున్నాయి ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల బాలబాలికల జట్లు పాల్గొంటాయి ఈ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడా పోటీలకు పరిశీలకొడుగా నాగర్ కర్నూల్ మండలం కేంద్రంలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వ్యాయామ విద్య ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సామరమేష్ 67వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పరిశీలకుడుగా నియామకం పట్ల పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యాదయ్య పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంతోషం వ్యక్తం చేశారు , పెద్ద ముద్దునూరు గ్రామ సర్పంచ్ స్వామి, నాగర్ కర్నూల్ మండల్ జడ్పిటిసి శ్రీశైలం యాదవ్, ఎంపిటిసి కృష్ణయ్య, గ్రామ పెద్దలు, పెద్దముద్దునూరు ఏకలవ్య క్లబ్, అంబేద్కర్ సంఘం, ఆజాద్ యూత్ క్లబ్, అల్లూరి సీతారామరాజు క్లబ్, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు అబ్జర్వర్ నియామకం పట్ల తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూమర్ల నిరంజన్ జిల్లా అధ్యక్షులు షేర్నం నిరంజన్ యాదవ్ ట్రెజరర్ నరేందర్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ట్రెజరర్ జి ఏ విలియమ్స్ బాలరాజులు జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు మాజీ కార్యదర్శి వెంకటయ్య %బ్రాజ% కోఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎంఆర్సి స్ట్రాంగ్ టీచర్ వెంకటేష్ శెట్టి , జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ షుటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పురం, రమేష్, మోహన్లాల్, జిల్లా తగ్ ఆ ఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ దర్శి రాజయ్య టీచర్, జిల్లా క్రీడాకారులు వెంకటపతి %ఎజ%, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, కృష్ణ, రవి, యాదయ్య, భాస్కర్, కురుమయ్య, నరసింహ, కోటేశ్వర్, బాలరాజ్, శేషగిరి, రాములు, అంతారం రమేష్, పరశురాములు, కురుమయ్య తదితరులు అభినందనలు తెలియజేశారని నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో ఇంచార్జ్ నిరంజన్ యాదవ్ తెలిపారు.

అభయుడి టెండర్లు మళ్లీ వాయిదా..

నవతెలంగాణ - ఊరుకొండ



ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన టెండర్లు వాయిదా పడినట్లు ఆలయ ఇంచార్జి కార్య నిర్వహణాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, తీర్థప్రసాదాలు, తలనీలాలు, కొబ్బరి చిప్పలు, పూజ సామగ్రి తదితర వాటిని విక్రయాలు జరుపటానికి టెండరు దారులను ఆహ్వానించామని, అనివార్య కారణాల వల్ల వ్యాపారస్తులు పాల్గొనకపోవడంతో తదుపరి తేదీని ప్రకటించామని అన్నారు. ఈ నెల 28న గురువారం ఉదయం 11 గంటలకు ఆసక్తి గల వ్యాపారస్తులు ఆలయం వద్దకు వచ్చి టెండరు ప్రక్రియలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన టెండర్ల డబ్బులు ఇప్పటి వరకు రికవరీ కాకపోవడంతో టెండర్లు వాయిదా పడినట్లు పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

బుర్ర వెంకటేశం ను కలిసిన రహీం



నవతెలంగాణ- కోడేరు.


ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ జేఏసీ చైర్మన్, రీసెర్చ్ స్కాలర్ రహీం ఐఏఎస్, తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ను కలిసి సన్మానించారు. అనంతరం వారు తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల, రాష్ట్ర విద్యా సమస్యలపై చర్చించారు. డిగ్రీ, పీజీ పీహెచ్డీ కోర్సులపై పెంచిన ఫీజులను మరియు విద్యార్థులపై మోపిన మెస్ ఛార్జ్ బిల్లుల భారాన్ని తగ్గించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

పాత్రికేయుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనివి

• జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

పాత్రికేయుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని, నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో జరిగిన శాసనసభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా యంత్రాంగానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్ఐసీ సమావేశం మందిరంలో శాసన సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా పాత్రికేయులతో ఆయన తేనీటి విందు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వాటి నుంచి నవంబర్ 30వ తేదీన పోలింగ్, ఈనెల 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి పాత్రికేయుల సహాయ సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.జిల్లాలోని నాగర్ కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ మూడు నియోజకవర్గాల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి ప్రజలకు సరైన సమాచారంతో తమ మాధ్యమాల ద్వారా అనుసంధానంగా వ్యవహరిస్తూ ఎన్నికల నిర్వహణలో



భాగస్వాములైన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా అధికారుల నుండి ఎం సి ఎం సి మీడియా సెంటర్ నుండి ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు వివిధ ప్రాంతాల్లో జరిగే వివిధ అంశాల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు చేరవేసిన ప్రతి పాత్రికేయునికి పేరుపేరునా ఆయన అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇదే స్ఫూర్తితో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించేలా పనిచేయాలని ఆయన పాత్రికేయులను కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఏపీఆర్ఓ తిరుపతయ్య, ఎలక్షన్ సెక్షన్ సూపర్డెంట్ జాకీర్ అలీ, డిటి బాలరాజ్, రఘు, కలెక్టర్ పి ఎస్ ఖాజా మైనుద్దీన్, ఎలక్ట్రానిక్ , ప్రింట్ జిల్లా స్థాయి పాత్రికేయులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలన

కంద నూలు : రానున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ కే సీతారామారావు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆయన గురువారం సందర్శించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ వనపర్తి గద్వాల అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఇంచార్జ్ ఆర్డిఓ రాంరెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి పత్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్ సివిల్ సప్లై డిఎం బాలరాజ్ మార్కెటింగ్ అధికారిని బాల మణి నాగర్ కర్నూల్ తాహ సిల్దార్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, డిటి రఘు సిబ్బంది తది తరులు ఉన్నారు.



నూతన ఓటర్ల నమోదుకు సహకరించండి

నవతెలంగాణ- కందనూలు

జనవరి 1, 2024నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ రెవిన్యూ కే సీతారామారావు సూచించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సాయంత్రం ఐ.డి. ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రకారం జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే యువతను ఓటరు జాబితాలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలకు అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, ఒకచోట నుండి మరో



చోటుకు మార్చడం, లేదా పేర్లు మార్చడం, అవసరం లేని చోట తొలగించడం వంటివి ఏమైనా ఉంటే ప్రతిపాదనలు ఉంటే పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కు ఇది సువర్ణావకాశం అని దీనిని సద్వినియోగం చేసుకొని ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న మూడు వేలకు పైగా దరఖాస్తులను ఈఆర్వో, ఏఈఆర్వోల ద్వారా దరఖాస్తుల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఎలక్టార్స్, షిఫ్టెడ్ ఎలక్టార్స్, లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలపై ప్రత్యేక దృష్టి సాధించామని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నోటీసులు జారీచేసి తొలగింపులు చేపట్టాలని ఈఆర్వో, ఏఈఆర్వోలకు సూచించినట్లు తెలిపారు.జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భా.రా.స నుండి వెంకటయ్య, కాంగ్రెస్ నుండి డేవిడ్ రాజ్,బిజెపి నుండి శ్రీనివాసులు, వైయస్సార్ టిపి నుండి హుస్సేన్ టిడిపి నుండి బాలకృష్ణ ఎలక్షన్ సూపరిండెంట్ జాకీర్ అలీ ఎలక్షన్ డిటి రఘు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటును కాపాడలేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కాపాడలేదు :సీపీఐ(ఎం)

నవతెలంగాణ- తాడూరు

పార్లమెంట్లో కాపాడలేని బిజెపి ప్రభుత్వం దేశాలు కాపాడలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు అన్నారు తాడూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రైవేటు ఆవరణంలో శ్యాంసుందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు హాజరైనారు. ఇటీవల జరిగిన ఎన్నికలపై సమీక్ష పై చర్చించారు ఎన్నికల ప్రభావం మరి ఇతరత్రా అంశాలపై స్థానిక శాఖ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటును కాపాడలేని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఎలా రక్షిస్తుందా ప్రశ్నించారు. ఇటీవల



జరిగిన పార్లమెంటుపై దాడిని సీపీఐ(ఎం) పార్టీగా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో బీజేపీ ఎంపీ ఇచ్చిన పాస్‌తో లోపలికి ప్రవేశించి దేశానికే అత్యున్నతమైన పార్లమెంటును బ్రాయబానులకు గురిచేసిన కనీసం వాటిపై చర్చించకుండా బిజెపి ప్రభుత్వం మొండి వైఖరిగా ప్రవర్తిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో దేశానికి రక్షణ లేకుండా పోతుందని అందుకే బిజెపిని ఓడించడానికి దేశంలో ఇండియా కూటమిగా ఏర్పడి ఎండగట్టడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొన సాగుతున్నాయన్నారు రానున్న స్థానిక ఎన్నికలలో సీపీఐ(ఎం) పార్టీగా బరిలో ఉండాలని స్థానిక నాయకులకు సూచించారు ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్నా శాఖ కార్యదర్శి వెన్నుపోతుల కాశన్న శాఖ సభ్యులు వెన్నుపోతుల వెంకటస్వామి బాలయ్య పరశు రాములు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

పెంట్లవెల్లి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పెంట్లవెల్లి ఎంపీడీవో రామయ్య కి వినతి పత్రం ఇచ్చారు. . ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లా డుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వారి బంధువులు చనిపోతే కూడా సెలవులు ఇవ్వకుండా వేతనాలలో కోత విధించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా జీవితంలో కోత విధించి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలల నుండి సబ్బులు, నూనెలు, గ్లౌజులు, మాస్కులు ఇవ్వకపోవడంతో వారు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సెలవులు ఐదు నెలల పెండింగ్లో గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుర్మయ్య, కార్మికులు శ్రీనివాసులు,



లక్ష్మి, అంబులమ్మ, చెన్నమ్మ, దేవమ్మ, కలమూరు దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణాన్ని సవరించాలి: డీఎస్పీ

నవతెలంగాణ -బల్మూరు

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని, సవరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మహరాజు ఆధ్వర్యంలో గురు వారం స్థానిక తహసిల్దార్ సలీముద్దీన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని



ప్రారంభించారు.కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయని హేతు బద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొన్ని సూచనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్ మహారాజ్, శేఖర్,శ్రీకాంత్, అరుణ్ కుమార్, శేఖర్,రాజు, నరేష్, ఆటో కార్మికులు చంద్రయ్య, సుభస్,సాధిక్,అంజి, డి.ఎస్.పి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖను అప్పుల ఉబిలోకి నెట్టిన భారసా ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ అచ్చంపేట

విద్యుత్ శాఖ ను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత బి.ఆర్.ఎస్ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికి దక్కిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అసెంబ్లీ సాక్షిగా సమావేశంలో వెల్లడించారు. నియోజవర్గం పరిధిలోని దోమలపట సమీపంలో జరిగిన జెన్కో విద్యుత్తు సంఘటనలో 9 మంది గత ప్రభుత్వా నిర్లక్ష్యంతో అక్కడే సజీవ దహనమైన సంఘటనపై ఎమ్మెల్యే అసెంబ్లీలో మనో వేదనకు గురయ్యారు. సంబంధిత అధికారుల పైన చర్యలు తీసుకోవడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిం చిందని ఆరోపించారు. విద్యుత్తు సంస్థల డిస్కంలలో విషయంలో అవినీతి అవినీతి జరిగిందని ఆరోపించారు. కొత్తగా



ఏర్పడిన ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వ నివేదికలు ఇవ్వడానికి అధికారులు జంకు తున్నారు. ఆరోపించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యల పైన అసెంబ్లీలో గళం విప్పి అలాగే ఏదైతే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలులోకి తీసుకొస్తామన్నారు.

భారతీయ గణిత కోహినూర్ వజ్రం శ్రీనివాస రామానుజన్



నవతెలంగాణ- కందనూలు

విశ్వ విఖ్యాత మేధావులకు భారతీయ గణిత మేధస్సు ప్రకాశాన్ని పరిచయం చేసి అనంతం తో ఆటలాడిన భారతీయ గణిత కోహినూర్ వజ్రం శ్రీనివాస రామానుజన్ అని, మనమంతా రామానుజన్ స్ఫూర్తి తో గొప్ప గణిత శాస్త్రవేత్తలుగా కావాలని శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ,మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్ అన్నారు.రామానుజన్ జయంతి వేడుకలలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల్లో అసోసియేషన్ సభ్యులు రామానుజన్ జీవితము గురించి ప్రత్యేకంగా సెమినార్లు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రముఖులకు రాబర్ట్ కానిగేల్ రచించిన రామానుజన్ జీవిత చరిత్ర" ది మ్యాన్ ఉ న్యూ ఇన్ఫినిటీ" అనే పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. వనపర్తి లోని శ్రీ త్రివేణి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఫిజిక్స్ అరుణ్ కుమార్ పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన సాత్విక,రేవతి లకు బహుమతులు అందజేశారు.అసోసియేషన్ సభ్యులు ఫిజిక్స్ అరుణ్ కుమార్, కార్తీక్ కొత్వాల్,స్వామి,మధు,శ్రీనువాస్ లు వివిధ విద్యా సంస్థల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో యాజమాన్యం రవీందర్ గౌడ్, నర్సింహ, నాగరాజు,మధుసూదనాచారి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరంజ్ ,మొబైల్ షాప్ ప్రారంభం



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో రామపూర్ గ్రామానికి చెందిన ఉడుతల నవీన్ యాదవ్ కొత్తగా పెట్టిన ఆరెంజ్ మొబైల్ షాపును కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దండు నరసింహలు గురువారం ప్రారంభించారు. తాము పిలవగానే వచ్చి ఆరెంజ్ మొబైల్ ను షాపును ప్రారంభించినందుకు యజమాని ఉడతల నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడతల రామస్వామి యాదవ్, ఓర్సురామకృష్ణ, సత్య నారాయణ,వార్డు సభ్యులు డబ్బా ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ఆచారి , తదితరులుపాల్గొన్నారు.

పలువురికి ఎస్పీ ప్రశంసల్లు



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో జిల్లా ఎస్పీ ఆఫీస్ నందు ఎలక్షన్ సెల్ లో బాధ్యతాయుతంగా డ్యూటీ చేసినందుకు గాను రివార్డ్ ఇచ్చి ప్రశంసించిన జిల్లా ఎస్పీ గైక్వర్డ్ వైభవ్ రఘునాథ్ , ఇక ముంది రాబోయే ఎంపీ ఎలక్షన్ మరియు పంచాయతీ ఎలక్షన్ లో కూడా మంచిగా విధులు నిర్వహించి ఇంకా ఎన్నో రివార్డ్ లు మీరు తీసుకోవాలని ప్రశంసించారు.

విద్యుదాఘాతంతో ఇంట్లోని వస్తువులు దగ్ధం

నవతెలంగాణ - ఊరుకొండ

విద్యుదాఘాతంతో ఇంట్లోని వస్తువులు దగ్ధం అయిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి ఇంట్లో అందరూ పడుకున్న సమయంలో పక్క రూములో విద్యుదాఘాతం జరిగి ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు వాపోయారు. పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పలకల వితరణ



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో గురువారం పెద్దింటి పెద్ద వెంకటప్ప (ముంబై) ఎస్సీ వాడలోని అంగన్వాడీ కేంద్రానికి 40 పలకలు వితరణ చేశారు. ప్రతి అంగన్వాడీ విద్యార్థికి పలకలు అందించాలని పెద్దింటి వెంకటప్ప కోరారు. అంగన్వాడీ సిబ్బంది పలకలు వితరణ చేసిన వెంకటప్పకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జోషీ , అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



కోస్గి : జిల్లా అంధత్వ నివారణ సంస్థ కోస్గి లైన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం విజయవంతమైందని వైద్యులు భాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కంటి సమస్యలతో బాధపడుతున్న 60 మంది రోగులను పరీక్షించారు. ఇందులో 30 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని పాలమూరు జిల్లాలోని రామ్ రెడ్డి కంటి వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నామని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెజ్జు వెంకట రాములు, కొటాల శంకర్, మహేందర్ గౌడ్, వెన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బేగం గోకారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సింగవరం, సుల్తానాపురం, ఉట్కూరు, ర్యాలంపాడు సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల్లోని వైకుంఠధామాల (స్మశాన వాటికల)నందు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నీటి సమస్య నెలకొన్నదని, బోర్లు ఉన్న విద్యుత్ లేకపోవడం వల్ల దహన సంస్కారాలకు వచ్చేవారు కాలు శుభ్రం చేసుకోవడానికి నీళ్లు లేవని సభా దృష్టికి తీసుకువచ్చారు.గ్రామంలో నిర్వహించే గ్రామ సభకు వ్యవసాయ శాఖ నుంచి ఏఈవోలు రావడంలేదని సింగ వరం సర్పంచ్ రాంప్రసాద్ సభలో ప్రస్తావించగా మం డల వ్యవసాయ అధికారిని అనిత మాట్లాడుతూ గ్రామ సభలకు ఏఈఓలు వచ్చే విధంగా చూస్తానని, గ్రామ సభకు ఏఈవోలు రాకపోతేతమ దృష్టికి తీసుకురావాలని కోరారు.డీలర్లు సమయపాలన పాటించాలని, ఇన్చార్జి డీలర్లు ఉండడంవల్ల లబ్ధిదారులు పాటించడం లేదని అధి కారుల దృష్టికి ఆయా గ్రామాల సర్పంచులు తీసుకు వ చ్చారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని, బిల్లులు చెల్లించకపోవడంతోఆర్థికంగాఇబ్బం దులు ఎదుర్కొం టున్నామని సర్పంచులు సమదృష్టికి తీసు కువచ్చారు. అనంతరం ఎంపీడీవో గోవిం దా రావు మాట్లా డుతూ గ్రామాల్లోని రైతులు హరిత హారంలో భాగంగా పెంచిన చెట్లను పొగాకు సాగు కోసం నరికి వేస్తున్నారని, రైతులకు అవగాహన కల్పించి చెట్లను నరకకుండా ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్, పీఆర్ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం పారిజాత, ఐసీడీఎస్ సూపర్వైజర్ జయమ్మ, వైద్యాధికారి డాక్టర్ ప్రసున్న, విద్యుత్ లైన్ ఇన్స్పె క్టర్ శాలన్న, పంచాయతీ కార్యదర్శిలు,సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కేవైసీ పేరుతో .. గ్యాస్ వినియోగదారుల ఇబ్బందులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం





నారాయణపేటటౌన్ : కేవైసీ పేరుతో వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్య తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. భారత్ గ్యాస్ వినియో గదారులు కేవైసీ పూర్తి చేసుకోవాలని, అందుకు తమ ఏజెన్సీ కార్యాల యంను సంప్రదించాలని వినియోగ దారులను ఇబ్బందులు పాలు చేస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చేశారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలా దిమంది స్త్రీలు ఎండలో క్యూ లైన్ లో నిలబడి కేవైసీ చేసుకుంటున్నారని, తీవ్రమైన చలిలో ఉదయం 6 గంటలకు గ్రామాల నుంచి బయదేరి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుల ఇంటికి వెళ్లి కేవైసీని పూర్తి చేసుకోవాల్సినప్పటికీ, ఏజెన్సీ వినియో గదారులను తమ కార్యా లయాని సంప్రదించాలని ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రూ.500 రూపాయల సబ్సిడీ సిలిండర్ కోసమే కేవైసీ అనే పుకార్లతో ప్రజలు గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలనికి ఎగబడు తున్నారన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని గ్యాస్ వినేదారుల ఇబ్బం దులు పరిష్కారమయ్యే దిశగా ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా సివిల్ సప్లై అధికారులు భారత్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి : హెడ్ కానిస్టేబుల్



నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కథలప్ప మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి నుంచి స్కూల్ కి వచ్చి,పోయే సమయంలో అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమంతంగా ఉండాలని,ఎవరిపైన అయినా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనావేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, వేదింపులకు గురి చేసిన తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థిను లు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృథా చేసుకోవడం జరుగుతుందని, సమయని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నత లక్ష్యం ఏర్పరచుకుని ఉద్యోగం సాధించాలని గోల్ పెట్టుకొని చదివి ఉన్నత ఉద్యోగలు సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి క్రీడలపై దృష్టి సారించాలని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నైపుణ్యం కనబర్చాలని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసం , మెరుగైన ఆరోగ్యం కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు కళాబృందం సభ్యులు , సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కల్యాణి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పురోగతిలో నర్సరీలు

- అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి విజయ నాయక్



ఉండవల్లి : పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి గ్రామంలోనూ నర్సరీలు పురోగతిలో ఉన్నాయని అసిస్టెంట్ పోగ్రామ్ అధికారి విజయ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తక్కశిల గ్రామపంచాయతీని సందేశించి నర్సరీని సందర్శించారు. గ్రామపంచాయతీలో పదివేల మొక్కల తగ్గకుండా బ్యాగు బిల్లింగ్ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. జీవామృత మట్టిని సమకూర్చుకొని బ్యాగుల నింపుకొని విత్తనాలు వేసి క్రమం తప్పకుండా సరిపడా నీళ్ల అందించాలని సూచించారు. నాణ్యతమైన విత్తనాలు విత్తుకునేందుకు అధికారుల చొరవ తీసుకోవాలని కోరారు. నర్సరీలోనూ రోజువారీగా ఏ పనులు జరిగినవి పూర్తి స్థాయిలో నివేదిక ఉండాలని, అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్ గోపి , వన సేవకుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

- మండల విద్యాధికారి శివప్రసాద్

ఉండవల్లి : విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం మానవపాడు ఉన్నత పాఠశాలలోనూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రోజు వారీగా విద్యాబోధనలు పిల్లలకి అర్థమయ్యే రీతిగా బోధించేందుకు తగు సూచనలు,సలహాలపై అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు బొమ్మల ద్వారా బ్లాక్ బోర్డ్ ల ద్వారా పటాలను ఏర్పాటు చేసి చిత్రలేఖనాల్లో తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ ద్వారా బోధనలపై అవగాహన కల్పించేందుకు శిక్షకులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆయా పాఠశాలలోని ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

నారాయణపేటటౌన్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నారాయణపేట జిల్లాలో దివ్యాంగులకు ఆట పోటీలు నిర్వహించారు. క్యారం బోర్డు, చెస్, రన్నింగ్, షాట్ పుట్, జావలిన్ త్రో తదితర ఆటలు నిర్వహి ంచారు. పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు డిసెంబర్ 22న సింగారం చౌరస్తా దగ్గర గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో బహుమతులు ప్రధా నోత్సవం చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు జిల్లా యువజన, క్రీడా అధికారి వెంకటేష్, సీడీపీఓ శ్రీలత, ఎఫ్ఆర్ఓ సాయి తదితరులు పాల్గొన్నారు.







మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- వెలుగు ఏపీఎం నిర్మల



ఊట్కూర్ : మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిం చాలని, రుణాలు తీసుస్తున్నవారు మంజూరైన యూ నిట్లను మంచిగా నడిపి ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం నిర్మల అన్నారు.

నవతెలంగాణతో ఏపీఎం ఇంటార్వ్యూ

నవ తెలంగాణ : ఎన్ని గ్రామ సంఘాలు ఉన్నాయి. ?

ఏపీఎం : మండలంలో 34 గ్రామ సంఘాలు ఉన్నాయి.

నవ తెలంగాణ : ఎన్ని చిన్న సంఘాలు ఉన్నాయి.. ?

ఏపీఎం : 809 చిన్న సంఘాలు ఉన్నాయి.

నవ తెలంగాణ : ఎంతమంది సభ్యులు ఉన్నారు..?

ఏపీఎం : మహిళా సంఘాలలో 9174 మంది సభ్యులు ఉన్నారు.

నవ తెలంగాణ : ఎంతమంది స్వయం ఉపాధి కింద రుణాలు తీసుకున్న వారు ఎంతమంది..?

ఏపీఎం : దాదాపు 2000 మంది దాకా రుణాలు తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు.

నవ తెలంగాణ : మహిళా సంఘాలకు ఎలాంటి రుణ సౌకర్యం కల్పిస్తున్నారు..?

ఏపీఎం : కిరాణం, టీ పాయింట్ , దుస్తుల దుకాణం , బేకరీ, బుక్ స్టాల్ , సమోసా తదితర చిరు వ్యాపారాలకి రుణాలు తీసుకుంటున్నారు.

నవ తెలంగాణ : ఎన్ని సంఘాలు ప్రస్తుతం పనిచేస్తున్నాయి..?

ఏపీఎం : 809 చిన్న సంఘాలలో గతంలో 2008 సంవత్సరం నుండి 2010 సంవత్సరానికి సంబంధించిన 34 మహిళా చిన్న సంఘాలు పని చేయటం లేదని, వీటిలో కొందరు మరణించిన వారి పేర్లు ఉండటం, వారు తీసుకున్న లోను కట్టకపోవడం తదితర కారణాలతో సంఘాలు పనిచేయటం లేదు.

నవ తెలంగాణ : సంఘాలు పనిచేయకపోవడానికి కారణాలు.. ?

ఏపీఎం : సంఘంలో ఉన్న సభ్యులు వలస వెళ్లడం, కొందరు మరణించడం తదితర కారణాలతో పని చేయటం లేదు. సంఘంలో మిగిలిన సభ్యులకు అవగాహన కల్పించి సంఘాలు పనిచేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది.

నవ తెలంగాణ : స్త్రీనిధి రుణాలు పూర్తిస్థాయిలో రికవరీ అవుతున్నాయా..?

ఏపీఎం : గతం నుంచి ఇప్పటివరకు రూ.17 కోట్ల 91 లక్షలు స్త్రీనిధి కింద రుణాలు తీసుకోవడం జరిగింది . తీసుకున్న వాటిలో దాదాపు 80% వరకు కట్టడం జరిగిందని మిగిలింది ఐదు కోట్ల డెబ్బకో లక్ష కొట్టాల్సి ఉందన్నారు.

నవ తెలంగాణ : బ్యాంక్ నుంచి సంవత్సరం టార్గెట్ ఎంత ఉంది, ఎన్ని నిధులు ఇప్పించారు..?

ఏపీఎం : 2023 . 2024 సంవత్సరానికి గాను రూ.20 కోట్ల టార్గెట్ ఉండగా.. దాదాపు రూ. 17 కోట్ల రూపాయలు సంఘాలకు ఇప్పించడం జరిగింది. జోగినీలకు రైస్ మిల్ మంజూరైంది. వీటిగ్గానూ రెండు కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

నవ తెలంగాణ : 10 మండలంలో ఎంతమంది సిబ్బంది ఉండాలి ఎంతమంది ఉన్నారు.. ?

ఏపీఎం : సిబ్బంది కొరత ఏమీ లేదని, మండలంలో నలుగురు సీసీలు ఉన్నారని, కార్యాలయంలో కూడా సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నారు.

నవ తెలంగాణ : మీరు సంఘాలకు ఇచ్చే సూచనలు ఏమిటి..?

ఏపీఎం : సంఘాల్లో ఉన్న సభ్యులు తీసుకున్న రుణాలకు అనుగుణంగా ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని, ప్రతి మహిళ సభ్యులు తన పేరు రాసే విధంగా అక్షరాలు నేర్చుకోవాలని సూచించారు. అలాగే పిల్లలను చదివించాలని, బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించడం జరుగుతుంది.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



ఇటిక్యాల : 67వ ఎస్ జీఎఫ్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి బాస్కెట్‌బాల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్ల ఎంపికలు పాఠశాల క్రీడా సమైక్య ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ జట్లను ఎంపిక చేయు విధానంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎంపికలో 10వ తరగతి విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి తన అద్భుతమైన ప్రతిభ కనపరిచి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని అభినందించారు. ఈనెల 28 29 30 తేదీలలో హైదరాబాద్ హయత్ నగర్ లో జరిగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టీంలో పాల్గొనబోతున్నాడని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకొని క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవర్చుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడి ఎంపికకు కృషి చేసిన పీఈటీ కిరణ్ కుమార్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు



పారిశుద్ధ్య పనులు

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి అన్నారు. గ్రామస్తులు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయరాదని, చెత్త సేకరణ కోసం వచ్చే వాహనంలోనే పొడి, తడి చెత్త వేరువేరుగా వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

భగత్‌సింగ్ విగ్రహావిష్కరణలో.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

ధన్వాడ : పాత పల్లి గ్రామంలో ప్రజా పంథా ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దీంతొ పాత పల్లి గ్రా మంలో పండగ వాతా వరణం నెలకొంది. దద్ద రిల్లిన ఎరుపుమయంతో ర్యాలీ నిర్వహిస్తూ బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ పద్మక్క , నాయకులు ఎం కృష్ణ అన్వేష సభ అధ్యక్షులు జి కృష్ణయ్య, సర్పంచ్ , వార్డ్ సభ్యులు నరసింహులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహా పడిపూజకు మాజీ మంత్రి హాజరు





వనపర్తి : అయ్యప్పస్వామి మహా పడిపూజలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములను ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా పరిధిలోని దొడగుంటపల్లీ గ్రామములో మన ఊరు..మన పూజ కార్యక్రమములో భాగంగా అయ్యప్పస్వామి పడిపూజ ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ నిర ంజన్ రెడ్డి పాల్గొని అయ్యప్పస్వామినీ దర్శించుకొని గురుస్వాములను సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పూజలు నిర్వహించడం ద్వారా ప్రజలలో భక్తిభావాలతో పాటు ఐక్యత పెరుగు తుందన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పూజలు నిర్వహిస్తున్న గురుస్వా ములను, నిర్వాహకులను అభినందించారు. ఈ పూజా కార్యక్రమాలలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, యుగందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గురుస్వాములు చెన్నారెడ్డి, నరేందర్, సేనాపతి, ఆంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.